03-07-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - సేవలో కొత్త-కొత్త ఇన్వెన్షన్లను (ఆవిష్కరణలను) కనుగొనండి, సేవను విస్తరింపజేయండి, సేవా క్షేత్రములో మాతలను ముందుంచడమే సఫలతకు సాధనము"

**ప్రశ్న:-** ఏ మ్యానర్స్‌తో మాట్లాడినట్లయితే అథారిటీతో కూడిన మాటలను మీరు నిరూపించగలుగుతారు?

**జవాబు:-** పెద్దవారెవరితోనైనా మాట్లాడేటప్పుడు 'మీరు-మీరు' అంటూ మాట్లాడాలి. నీవు-నీవు అంటూ మాట్లాడకూడదు. ఇవి కూడా మ్యానర్స్. మీరు మీ అథారిటీతో మాట్లాడండి కానీ గౌరవాన్ని తప్పకుండా ఇవ్వండి. స్కూలులో ఈ మ్యానర్స్‌ను కూడా నేర్పించడం జరుగుతుంది. 2. ఎప్పుడూ అహంకారముతో మాట్లాడకూడదు. జ్ఞానం యొక్క నషాలో సదా హర్షిత ముఖులుగా ఉండండి. హర్షిత ముఖము కూడా చాలా సేవ చేస్తుంది.

**పాట:-** నేటి ఈ మానవునికి...

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. లక్ష్యము-ఉద్దేశ్యము ఎదురుగా ఉంచుకొని పురుషార్థము చేయాలి. దైవీ మ్యానర్స్ ధారణ చేయాలి. ఒక చెవితో విని ఇంకొక చెవితో వదిలేయకూడదు.
2. విశ్వ రచయిత అయిన తండ్రి మనల్ని చదివిస్తున్నారు, వారికి మనం విద్యార్థులము - ఈ నషాలో ఉండాలి. సేవలో భిన్న-భిన్న యుక్తులను కనుగొని అందులో బిజీగా ఉండాలి.

**వరదానము:- తండ్రి ద్వారా ఇవ్వబడిన ఖజానాలను మననం చేసుకుంటూ తమవిగా చేసుకునే సదా హర్షిత, సదా నిశ్చింత భవ**

పిల్లలైన మీరు మననం చేసే లేదా స్మరణ చేసే చిత్రాన్ని భక్తి మార్గంలో విష్ణువుగా చూపించారు. సర్పాన్ని పానుపుగా చేసుకున్నారు అనగా వికారాలు ఆధీనం అయిపోయాయి. మాయతో ఓడిపోయే విషయంలో లేక యుద్ధం చేసే విషయంలో చింత ఏమీ లేదు, సదా మాయాజీతులుగా అనగా నిశ్చింతులుగా ఉన్నారు. రోజూ జ్ఞానం యొక్క కొత్త-కొత్త పాయింట్లను స్మృతిలో ఉంచుకొని మననం చేసినట్లయితే చాలా ఆనందం కలుగుతుంది, సదా హర్షితముగా ఉంటారు ఎందుకంటే తండ్రి ద్వారా ఇవ్వబడిన ఖజానాను మననం చేస్తే అది తమదిగా అనుభవమవుతుంది.

**స్లోగన్:- ప్రతీకారం తీర్చుకోకూడదు, పరివర్తన అయి చూపించాలి - ఎవరి లోపలైతే సదా ఈ శుభ భావన ఇమర్జ్ అయి ఉంటుందో, వారే స్వ పరివర్తకులు.**

04-07-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - భక్తులకు భక్తి ఫలాన్ని ఇచ్చేందుకు, వారికి ఆగమ నిగమాల భేదాన్ని తెలియజేసి ముక్తి-జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని ఇచ్చేందుకు భోళానాథుడైన బాబా వచ్చారు"

**ప్రశ్న:-** 21 జన్మల కొరకు రాజ్య పదవి యొక్క ప్రాప్తి ఏ పిల్లలకు కలుగుతుంది? ప్రజలలోకి ఎవరు వెళ్తారు?

**జవాబు:-** ఎవరైతే స్వంత పిల్లలుగా అయి తండ్రిపై పూర్తి-పూర్తిగా బలిహారమవుతారో వారికి రాజ్య పదవి ప్రాప్తిస్తుంది మరియు ఎవరైతే సవతి పిల్లలుగా ఉంటారో, బలిహారమవ్వరో వారు 21 జన్మలూ ప్రజల్లోకి వెళ్ళిపోతారు. మీరు శ్రీమతంపై నడుస్తూ మీ యోగబలంతోనే రాజ్య తిలకాన్ని పొందుతారు. ఇక్కడ మారణాయుధాలు మొదలైనవాటి విషయము లేదు. మీరు బుద్ధియోగ బలముతో మాయాజీత్, జగత్‌జీతులుగా అవ్వాలి.

**పాట:- భోళానాథునికన్నా అతీతమైనవారు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. మాయపై విజయాన్ని పొంది మనం శ్రీకృష్ణుని సమానముగా జగత్‌జీతులుగా అవ్వాలి. ఈ యుద్ధ మైదానములో సదా విజయులుగా అవ్వాలి, ఓడిపోకూడదు.
2. శ్రీమతము ద్వారా స్వయాన్ని వికారాల బంధనం నుండి, కర్మబంధనం నుండి విముక్తులుగా చేసుకోవాలి. అశరీరులుగా అయ్యే అభ్యాసము చేయాలి, బుద్ధియోగపు పరుగును తీయాలి.

**వరదానము:- ముఖము ద్వారా సంపన్న స్థితి యొక్క ప్రకాశము మరియు నషాను చూపించే సర్వ ప్రాప్తి స్వరూప భవ**

సంగమయుగ బ్రాహ్మణ జీవితపు విశేషత - సదా సుఖ-శాంతుల, సంతోషాల, జ్ఞానపు, ఆనందాల ఊయలలో ఊగటము. సర్వ ప్రాప్తుల సంపన్న స్వరూపపు అవినాశీ నషాలో స్థితులై ఉండటము. ముఖముపై ప్రాప్తియే ప్రాప్తి, ఇటువంటి సంపన్న స్థితి యొక్క ప్రకాశము మరియు నషా కనిపించాలి. స్థూల ధనంతో సంపన్నంగా ఉన్న రాజుల ముఖముపై కూడా ఆ ప్రకాశము ఉంటుంది. ఇక్కడైతే ఇది అవినాశీ ప్రాప్తి, కావున ప్రాప్తుల ఆత్మిక ప్రకాశము మరియు నషా ముఖము ద్వారా కనిపించాలి.

**స్లోగన్:-ఎవరైతే సదా సంతోషములో ఉంటూ సంతోషపు ఖజానాను పంచుతూ ఉంటారో వారే అదృష్టవంతులు.**

05-07-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - ఇది ఆల్‌మైటీ గవర్నమెంట్, తండ్రితోపాటు ధర్మరాజు కూడా ఉన్నారు, అందుకే తండ్రికి మీరు చేసిన పాపాలను తెలియజేసినట్లయితే సగం క్షమించబడతాయి"

**ప్రశ్న:-** రాజధానికి యజమానులుగా మరియు ప్రజల్లో షావుకార్లుగా ఏ ఆధారముగా తయారవుతారు?

**జవాబు:-** రాజధానికి యజమానులుగా అయ్యేందుకు చదువుపై పూర్తి శ్రద్ధ ఉండాలి. చదువు ద్వారానే పదవి ప్రాప్తిస్తుంది. షావుకారు ప్రజలుగా అయ్యేవారు జ్ఞానాన్ని తీసుకుంటారు, బీజాలను కూడా నాటుతారు (సహయోగులుగా అవుతారు), అలాగే పవిత్రముగా కూడా ఉంటారు కానీ చదువుపై పూర్తి శ్రద్ధ పెట్టరు. ఎప్పుడైతే మొదట – స్వయముగా భగవంతుడే మమ్మల్ని చదివించేందుకు వస్తున్నారు అన్న పూర్తి నిశ్చయము ఉంటుందో అప్పుడే చదువుపై పూర్తి శ్రద్ధ ఉంటుంది. ఒకవేళ పూర్తి నిశ్చయము లేకపోతే ఇక్కడ కూర్చున్నా కూడా బుద్ధిహీనుల వలె ఉంటారు. ఒకవేళ నిశ్చయము ఉంటే రెగ్యులర్‌గా చదవాలి, ధారణ చేయాలి.

**పాట:- నయనహీనునికి దారి చూపించు ప్రభూ...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. ఈ అంతిమ జన్మలో పవిత్రంగా ఉంటామని ప్రతిజ్ఞ చేసి బాధ్యతను చేపట్టాలి. నల్లగా ఉన్న ఆత్మను తెల్లగా అనగా సతోప్రధానముగా తయారుచేసే పురుషార్థము చేయాలి.
2. అవినాశీ ప్రారబ్ధాన్ని తయారుచేసుకునేందుకు నిశ్చయబుద్ధి కలవారిగా అయి ఈ చదువును రెగ్యులర్‌గా చదవాలి. ఇప్పటివరకూ ఏదైతే చదివారో దానిని బుద్ధి ద్వారా మర్చిపోవాలి.

## వరదానము:- విజయం యొక్క ఉల్లాస-ఉత్సాహాల ద్వారా నిరాశను ఆశలోకి పరివర్తన చేసే నిశ్చయబుద్ధి భవ

ఒకవేళ నిశ్చయము దృఢమైనదిగా ఉన్నట్లయితే సదా విజయము ఉండనే ఉంటుంది. విజయము యొక్క ఉల్లాస–ఉత్సాహాలు సదా ఉండాలి, నిరాశా సంస్కారము ఉండకూడదు. ఎటువంటి కష్టతర కార్యమైనా సరే ఎంత సహజమైనదిగా అనుభవమవ్వాలంటే అసలు ఇది పెద్ద విషయమేమీ కాదు అన్నట్లు అనిపించాలి ఎందుకంటే అనేక సార్లు ఆ కార్యాన్ని చేసి ఉన్నాము, కొత్త విషయాన్ని ఏమీ చెయ్యటము లేదు, అందుకే నిరాశ యొక్క నామ–రూపాలు కూడా ఉండకూడదు. ఈ పరివర్తన జరుగుతుందో జరుగదో... అన్న సంకల్పము ఏ స్వభావ–సంస్కార విషయంలోనూ రాకూడదు, మీరు సదా కాలానికి విజయులుగా ఉండనే ఉన్నారు.

## స్లోగన్:- శక్తిశాలిగా అవ్వాలనుకుంటే సదా ఖజానాల స్మృతి మరియు స్మరణలో ఉండండి.

06-07-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - ఈ జ్ఞానంలో గంభీరతా గుణాన్ని ధారణ చేయడము ఎంతో అవసరము, ఎప్పుడూ కూడా స్వయము విషయంలో అభిమానము రాకూడదు, మాతల పట్ల గౌరవాన్ని ఉంచండి"**

**ప్రశ్న:-** పిల్లలందరి పట్ల తండ్రికి ఉన్న ఆశ ఏమిటి? ఆ ఆశను ఎప్పుడు పూర్తి చేయగలరు?

**జవాబు:-** తండ్రి ఆశ ఏమిటంటే – పిల్లలు ఎటువంటి పురుషార్థము చేయాలంటే, దాని ద్వారా నరుని నుండి నారాయణునిగా అయి చూపించాలి. దీని ద్వారానే తండ్రి ప్రత్యక్షత జరుగుతుంది. ఎటువంటి ప్రత్యక్షతను చేయాలంటే, దాని ద్వారా తండ్రి మహిమ జరగాలి, అలాగే పిల్లల మహిమ కూడా జరగాలి. బాబా అంటారు – పిల్లలూ, ఒకవేళ మీరు నరుని నుండి నారాయణునిగా అయినట్లయితే మీ మందిరము కూడా తయారవుతుంది మరియు నా మందిరము కూడా తయారవుతుంది. ఇటువంటి పూజ్యులుగా తయారయ్యేందుకు ఫాలో ఫాదర్ చేయండి. మేము పూర్తిగా ఫాలో చేస్తాము అని మీతో మీరు ప్రతిజ్ఞ చేసుకోండి.

**పాట:- ఏ రోజు నుండైతే నీవు, నేను కలుసుకున్నామో...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. పరస్పరం ఐక్యతతో ఉండాలి, ఒకరి పట్ల ఒకరు గౌరవము ఉంచాలి. ఎప్పుడూ అలిగి చదువును వదిలేయకూడదు.
2. క్రోధము చాలా నష్టపరుస్తుంది, అందుకే ఏ విషయమైతే మీకు నచ్చదో దానిని ఒక చెవితో విని ఇంకొక చెవితో వదిలేయాలి. క్రోధము చేయకూడదు, చాలా–చాలా మధురముగా అవ్వాలి.

**వరదానము:- బుద్ధి ద్వారా శుద్ధ సంకల్పాల భోజనాన్ని స్వీకరించే సదా స్వచ్ఛమైన హోలీహంస భవ**

హోలీహంసలు ఎప్పుడూ బుద్ధి ద్వారా జ్ఞాన ముత్యాలను తప్ప ఇంకేదీ స్వీకరించరు. ఉన్నతమైన పిలక స్థానములో ఉన్న బ్రాహ్మణ ఆత్మలు ఎప్పుడూ క్రింద విషయాలను స్వీకరించరు. హోలీహంసలు అనగా సదా స్వచ్ఛము, సదా పవిత్రము, పవిత్రతయే స్వచ్ఛత. హోలీహంసలు సంకల్పాలు కూడా అశుద్ధమైనవి చేయలేరు. సదా శుద్ధ సంకల్పాలనే భోజనాన్ని భుజించే హోలీహంసలు సదా ఆరోగ్యముగా ఉంటారు. వారిపై ఎవ్వరి ప్రభావమూ పడదు.

**స్లోగన్:- మీ మనసా ద్వారా శాంతి కుండాన్ని ప్రత్యక్షము చేసే శాంతిప్రియ ఆత్మలుగా అవ్వండి.**

07-07-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - అర్థ సహితముగా తండ్రిని స్మృతి చేయడం ద్వారానే మీ పాపాలు వినాశనమవుతాయి, ఆత్మ పతితము నుండి పావనముగా అవుతుంది, నంబరువన్ సబ్జెక్ట్ స్మృతికి సంబంధించినది"

**ప్రశ్న:-** మనుష్యుల అర్జీ ఏమిటి మరియు తండ్రి ఆ అర్జీని ఎలా పూర్తి చేస్తారు?

**జవాబు:-** ఓ గాడ్ ఫాదర్, మమ్మల్ని పాపాల నుండి ముక్తులుగా చేయండి, ఓ దయార్ద్ర హృదయుడైన బాబా, దయ చూపించండి అని మనుష్యులు తండ్రి ముందు అర్జీ పెడతారు. బాబా అందరి అర్జీని విని స్వయము వస్తారు మరియు పాపాల నుండి ముక్తులుగా అయ్యే యుక్తిని తెలియజేస్తారు - పిల్లలూ, మీరు నన్ను స్మృతి చేయండి. కేవలం తండ్రి మహిమను గానం చేయడం వలన లాభమేమీ లేదు, చరిత్రను గానం చేయాల్సిన అవసరం లేదు కానీ రాజయోగాన్ని నేర్చుకొని చరిత్రవంతులుగా అవ్వాలి.

**పాట:-** భోళానాథునికన్నా అతీతమైనవారు ఎవ్వరూ లేరు...

### ధారణ కొరకు ముఖ్య సారము:-

1. డ్రామా చక్రాన్ని యథార్థ రీతిగా అర్థం చేసుకొని పురుషార్థం చేయాలి. తండ్రి సమానముగా దయార్ద్ర హృదయులుగా అయి అందరిపైనా దయ చూపించాలి.
2. తండ్రి సత్య ఖండాన్ని స్థాపన చేస్తున్నారు, అందుకే సత్యంగా అయి ఉండాలి. తండ్రి స్మృతితో ఆత్మను స్వచ్ఛముగా తయారుచేసుకోవాలి.

### వరదానము:- సేవా భావన ద్వారా అమర ఫలాన్ని ప్రాప్తి చేసుకునే సదా మాయా రోగము నుండి ముక్త భవ

ఏ పిల్లలైతే సంగమయుగములో ప్రభు ఫలాన్ని, అవినాశీ ఫలాన్ని, సర్వ సంబంధాల స్నేహ రసముతో కూడిన ఫలాన్ని తింటారో, వారు సదా మాయా రోగము నుండి ముక్తులుగా ఉంటారు. ఇతర ఫలాలైతే సత్యయుగములో కూడా లభిస్తాయి మరియు కలియుగములో కూడా లభిస్తాయి, కానీ సేవా భావన యొక్క ప్రత్యక్ష ఫలాన్ని, ప్రభు ఫలాన్ని ఒకవేళ ఇప్పుడు తినలేదు అంటే మొత్తం కల్పములో తినలేరు. ఈ ఫలము ఈశ్వరీయ ఇంద్రజాలపు ఫలము, ఈ ఫలమును తినడం ద్వారా లోహం నుండి పారసముగానే కాదు కదా, వజ్రంగా అయిపోతారు. ఈ ఫలము సర్వ విఘ్నాలను సమాప్తము చేసే అమర ఫలము.

### స్లోగన్:- అపకారులకు కూడా ఉపకారము చేసేవారు, నిందించేవారిని కూడా మిత్రులుగా భావించేవారే తండ్రి సమానమైనవారు.

08-07-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - ప్రతిజ్ఞ చేయండి - ఎప్పటివరకైతే సత్యయుగ స్వరాజ్య స్థాపన జరగదో, అప్పటివరకూ మేము సుఖమయమైన నిద్రను నిద్రపోము, పవిత్రంగా అయి అందరినీ పవిత్రంగా తయారుచేస్తాము"**

**ప్రశ్న:-** డ్రామాలో ఎటువంటి మృత్యువు జరగడం కూడా సంగమయుగపు ఆచారము వంటిది?

**జవాబు:-** విజయమాలలోకి వచ్చేందుకు పురుషార్థము చేసే మంచి-మంచి పిల్లలు కూడా ఆశ్చర్యం కలిగించేలా వింటారు, వినిపిస్తారు, మళ్ళీ పారిపోతారు అనగా మరణిస్తారు. ఇటువంటి మృత్యువు కూడా సంగమయుగపు ఆచారంగా అయిపోయింది. శ్రీమతంపై నడవని కారణంగా మాయ ఓడించేస్తుంది. తండ్రికి చెందినవారిగా అయి చేతిని విడిచిపెట్టినట్లయితే మరణించినట్లే. భాగ్యానికి అడ్డుగీత పడుతుంది.

**పాట:-** ప్రతిజ్ఞ చేసి ముంగిటకు వచ్చాము...

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. తండ్రిపై పూర్తి ప్రేమను ఉంచి స్వంత పిల్లలుగా అవ్వాలి. తమ పూర్తి సమాచారాన్ని తండ్రికి ఇవ్వాలి. ఎప్పుడూ కుపుత్రులుగా అవ్వకూడదు.
2. రక్షాబంధనం యొక్క యథార్థ రహస్యాన్ని బుద్ధిలో ఉంచుకొని తప్పకుండా పవిత్రంగా అవ్వాలి. మాయ చేతిలో ఎప్పుడూ ఓడిపోకూడదు. పవిత్రతా బలంతో స్వరాజ్యాన్ని తీసుకునే ప్రతిజ్ఞ చేయాలి.

**వరదానము:- సదా మిలనము అనే ఊయలలో ఊగే తతత్వమ్ అన్న వరదానము కల తండ్రి సమాన భవ**

ఏ విధంగా బాప్‌దాదా యజమానులైన మీ ఆజ్ఞను గౌరవించి మిలనము జరుపుకోవటానికి వస్తారో, జీ హాజిర్ (హాజరయ్యాను ప్రభు) అన్న పాఠం అనుసారముగా హాజరైపోతారో, అలాగే తతత్వమ్ (ఇది మీకు కూడా వర్తిస్తుంది). అమృతవేళ నుండి మొదలుకొని రోజు సమాప్తమయ్యేవరకు ధర్మం మరియు కర్మలో తండ్రి సమానమైనట్లయితే సదా మిలనపు ఊయలలో ఊగుతూ ఉంటారు. ఈ మిలనపు ఊయలలో ఉన్నట్లయితే ప్రకృతి మరియు మాయ, రెండూ కూడా మీ ఊయలను ఊపే దాసీలుగా అయిపోతాయి. సర్వ ఖజానాలు మీ ఈ శ్రేష్ఠ ఊయలకు అలంకారముగా అవుతాయి.

**స్లోగన్:- సదా బ్రహ్మాబాబా బాహువులలో ఇమిడి ఉన్నట్లయితే రక్షణను అనుభవము చేస్తారు.**

09-07-23 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్‌దాదా" రివైజ్ - 26-02-95 మధువనం

# "సంగమయుగము ఉత్సవము యొక్క యుగము - ఉత్సవము జరుపుకోవడము అనగా అవినాశీ ఉల్లాస-ఉత్సాహాలలో ఉండడము"

- ఈ రోజు త్రిదేవుల రచయిత అయిన త్రిమూర్తి శివబాబా తమ ఆత్మిక డైమండ్‌లతో కలిసి డైమండ్ జూబ్లీ లేక డైమండ్ జయంతిని జరుపుకునేందుకు వచ్చారు. ఈ విచిత్ర జయంతినే డైమండ్ జయంతి అని అంటారు ఎందుకంటే తండ్రి అవతరించిందే గవ్వ సమానమైన ఆత్మలను వజ్రతుల్యంగా తయారుచేయడానికి.
- యథార్థ విధితో బ్రాహ్మణులైన మీరే ఉత్సవాన్ని జరుపుకుంటారు ఎందుకంటే ఉత్సవం యొక్క అర్థమే - సర్వులు ఉల్లాస-ఉత్సాహాలలో ఉండడము. బాప్‌దాదా ఈ శ్రేష్ఠ సంగమయుగాన్ని ఉత్సవము యొక్క యుగము అని అంటారు. ప్రతిరోజు మీ కొరకు ఉత్సాహ సంపన్నమైనది. ప్రతిరోజు ఉత్సవమే.
- ఏ పరిస్థితిలోనైనా ఎందుకు అన్న పదము వచ్చినట్లయితే ఉల్లాస-ఉత్సాహాల ప్రెషర్ తక్కువైపోతుంది. వై (ఎందుకు) అన్న పదము వచ్చినప్పుడు ఫ్లై (ఎగిరిపోవటము) అన్న పదాన్ని గుర్తుంచుకున్నట్లయితే వై అన్నది సమాప్తమైపోతుంది. ఎప్పుడైనా అయ్యో-అయ్యో అనే దృశ్యాలు వస్తే వాహ్, వాహ్ అని అనండి, అప్పుడు దృశ్యము కూడా మారిపోతుంది మరియు మీరు కూడా మారిపోతారు.
- ఒకవేళ అలజడిలోకి వస్తే దానికి కారణం - నెగిటివ్‌ను వినడము, ఆలోచించడము లేక మాట్లాడడము లేక చేయడము. మీ మనసు మరియు బుద్ధి ఎలా తయారవ్వాలంటే ఇక దానిని నెగిటివ్ ఏదీ టచ్ చేయకూడదు, క్షణంలో పరివర్తన అయిపోవాలి. మనస్సు మరియు బుద్ధి ఇటువంటి తీవ్రగతితో కూడుకున్న యంత్రంగా అయిపోవాలి.

## వరదానము:- సంపూర్ణత ద్వారా సంపన్నత యొక్క ప్రారబ్ధాన్ని అనుభవము చేసే సర్వ జంజాటాల నుండి ముక్త భవ

సంగమయుగములో సాగరము నుండి గంగ వేరుగా ఉండదు, గంగ నుండి సాగరము వేరుగా ఉండదు. ఈ సమయములోనే నది మరియు సాగరములు ఒకదానిలో ఒకటి కలిసిపోయే మేళా జరుగుతుంది. ఎవరైతే ఈ మేళాలో ఉంటారో, వారు సర్వ జంజాటాల నుండి విముక్తులైపోతారు. కానీ ఎవరైతే సమానులుగా అవుతారో, వారే ఈ మేళాను అనుభవము చెయ్యగలరు. సమానులుగా అవ్వటము అనగా ఇమిడిపోవటము. ఎవరైతే సదా స్నేహములో ఇమిడిపోయి ఉంటారో, వారు సంపూర్ణత మరియు సంపన్నతల ప్రారబ్ధాన్ని అనుభవము చేస్తారు. వారికి ఎటువంటి అల్పకాలికమైన ప్రారబ్ధపు కోరిక ఉండదు.

## స్లోగన్:- సదా ఒక్క తండ్రి యొక్క శ్రేష్ఠ సాంగత్యములో ఉన్నట్లయితే హోలియెస్ట్ మరియు హైయ్యెస్ట్ (అత్యంత పవిత్రమైనవారు మరియు అత్యంత ఉన్నతమైనవారు)గా అయిపోతారు.